జీబురు పొద

డాక్టర్ పి.వి. రమణ

మహాగ్ని గోళంలా నిప్పులు రగిలించిన సూర్యుడు, ప్రతాపం చల్లబడి పడమటి కొండ దిగిపోతూ పొందే వేదనకు, ఆకాశపు అంచు కూడా ఆవేదనతో ఎర్రబడింది ఇహ కొద్ది సేపట్లో ఆవరించబోయే గుబురు చీకటిని చీల్చటానికి వీధి దీపాలు ఒంటి కాలితో కదను చేయబోతున్నై ప్రకృతిలో పెల్లుబుకుతున్న కలకలం తరు శిఖర శాఖల చపల తాండవం

సరిగ్గా ఆ ముని మాపు వేళ, అస్తంగత సూర్యబింబపు అవశేష రూపాన్ని, ఆ రూపానికి, నేపథ్య ఆకృతిలా, అరుణిమ కాంతితో అలంకరించబడ్డ ఆకాశపు కొసను చూస్తున్నప్పుడు ఆ మహానటుడి మనస్సులో, పారాణి నిండిన పాదాలతో, ముద్ద గోరింటాకు ముచ్చటతో మురిసిపోయే అరచేతులతో, నునుసిగ్గు దొంతరల మధ్య ఎర్రబడ్డ పెళ్ళికూతురు బుగ్గలు గుర్తొచ్చేవి నవవధువు దరహాసపు విరిజల్లులతో, వలపు హరివిల్లులతో తను వంతా వింత పులకరింతలతో కేరింతలాడేది.

కానీ, ఇప్పుడు అభినయ బ్రహ్మ, వెండితెర రేరాజు ఇత్యాది బిరుదులు ఎన్నో పొందిన ఆ మహానటుడికి, అంధకారానికి ఆధిపత్యం ఇస్తూ, తాను తప్పుకుపోతున్న ఈ అవశేష సూర్యబింబం, ఏదో పెనుభూతంలా, భళ్ళుమనబోయే అగ్నిపర్వతంలా కన్పించి, నరనరంలో సలసలమనే నూనె పోసినట్లు, ఏదో అదృశ్య శక్తి నెత్తిన పాదంతో త్రొక్కిపట్టి పాతాళానికి తనను త్రొక్కుతున్నట్లు అన్పించి గిలగిల కొట్టుకోసాగాడు మహానటుడి మనసులో అంతులేని మథన, అవయవాల్లో దాపిడి

నో ఇట్లా జరిగేందుకు వీలులేదు నే జరగనివ్వను "మహానటుడిలో స్వాతిశయం రెక్కలు విదిలించుకొంది. ఆ విశాల భవనం యావత్తూ ఆ విదిలింపు బొబ్బరింపుకు పరిస్పందించింది

'చెప్పు, వాడి వైపు ఇహ ముందు కన్నెత్తైనా చూడనని చెప్పు' మహానటుడి మనసు నిండా విషసర్పాల పూత్కారాలు నిశ్చలంగా చూసింది రేవతి, ధిక్కారంగా చూసింది, ఈసడింపుగా చూసింది

'చెప్పవేం?'

మేం వాగ్దానాలు చేసుకొన్నాం' రేవతి స్థిరమైన జవాబు

"నా కనవసరం, వాడి తండ్రిగా నిన్ను శాసించే హక్కు నాకుంది."

'పరస్పరం ప్రేమించుకొని, మమతలు పంచుకొన్న వాళ్ళను విడిపోండని, సభ్యత, సంస్కారం ఉన్న వాళ్ళెవరు శాసించేందుకు సాహసించరు" నిరసనగా అంది రేవతి

'నే చెప్పినట్లు వినకపోతే నీ గతి ఏమవుతుందో తెలుసా' ఆగ్రహంతో కంపించిపోతూ హెచ్చరించాడు మహానటుడు.

"నేనేం మీ చేతిలోని మరబొమ్మను కాదు, కీ ఇచ్చి మీరాడమన్నట్లు ఆడటానికి, మీ కారు స్టీరింగునూ కాను, తిప్పినట్లు తిరగటానికి, తాళి గట్టించుకొన్న భార్యను అంతకంటే కాదు, తల వొగ్గి బ్రతకటానికి" మొండిగా పల్కింది రేవతి.

మహానటుడి మనసులో భుగభుగలు, ఆవేశపు శగలు, కసితో ఉబ్బిన నరాలు

"సిగ్గు లేదూ నీకు, నాతో శరీర సుఖాల్ని పంచుకొని, వాడి మీద మనసు పడటానికి, మనువాడటానికి" చీత్కారంగా అన్నాడు మహానటుడు

'నిజమే ఈ శరీరం మీ వశమైంది, కాదు; మీ వాంఛకు దాసోహం చేయించుకొన్నారు, అడ్డగించినా, ఏడ్చి మొత్తుకొన్నా విన్నారా మీరు? నా మనసునీ, వ్యక్తిత్వాన్నీ ఉనికి లేకుండా చేశారు అంతేకానీ మన అంతరంగాలు కలిసీ కాదు, మమతలు విరబూసీ కాదు, జీవనాద ఊపిరులు పరస్పరం శృతిగూర్చుకొనీ కాదు, మన కలయిక జరిగింది ఆ విషయం మీకూ తెల్సు"

రేవతి నిస్సంకోచంగా, నిర్భయంగా ఇచ్చిన సమాధానానికి, ఆకాశం విరిగి తన మీదే పడుతున్నట్లుగా, తనను నిలువునా సగానికి ఎవరో చీలుస్తున్నట్లుగా అన్పించి విలవిల్లాడిపోయాడు మహానటుడు గుండెల్ని పిండి చేసే ఈ కొత్త అనుభవం కక్కరానిది, మింగరానిదిగా ఉండి మహానటుడు ఏదో ఊబిలోకి కూరుకు పోతున్నట్లుగా కుమిలిపోసాగాడు

"ఇంతకూ నే చెప్పినట్లు వింటావా లేదా? అసహనంగా మహానటుడు. రేవతి నవ్వింది, విరగబడి నవ్వింది. జలపాతపు హోరులా నవ్వింది. నవ్వి నవ్వి అంది

సమయం మించిపోయింది'

వావి వరుసలు అక్కర్లేదా నీకు?' నిశ్చలంగా మహానటుడి వేపు చూసింది రేవతి

వావి వరుసలా? మీరు ఆ విషయం గూర్చి ప్రస్తావిస్తున్నారా? అందులో నన్ను ప్రశ్నిస్తున్నారా? మా తల్లిని మీ కామాగ్నికి ఇంధనంగా చేసుకొని, అది చాలక నన్నూ మీ దాహానికి నైవేద్యంగా, బలవంతంగా లోబర్చుకొన్ననాడు, ఈ వావి వరుసల ఆలోచన అప్పుడు కలుగలేదా మీకు? కనీసం వయసు అంతరాలైనా గుర్తుకు రాలేదా మీకు? మీరంటున్న ఈ వావి వరుసల్లో, సృష్టి ధర్మాలు మీకేమైనా ప్రత్యేక మినహాయింపులు ఇచ్చాయా?" హేళనగా, ఎకసెక్కంగా గుచ్చి గుచ్చి అడుగుతున్న రేవతిని చూసి కంపించి పోయాడు మహానటుడు అతని శరీరం మంచు గడ్డల మధ్య పెట్టినట్లు మొద్దుబారసాగించి, మనసులో అల్లుకుపోతున్న శూన్యం

'చూస్తా నీ అంతు చూస్తా" తేరుకొంటూ అని వడివడిగా వెళ్ళిపోయాడు మహానటుడు

అషామాషిగ్గా అన్నట్లు తేలిగ్గా నవ్వుకొంది రేవతి

సాగర గర్భం నుండి మొలకెత్తింది చంద్రబింబం వెన్నెల వ్యాప్తి చెందింది అయినా మహానటుడి కళ్ళ ముందంతా కాటుక పూతలాటి కటిక చీకటి తన వ్యక్తిత్వాన్ని, పెంచుకొన్న గొప్పతనాన్ని, పేరు ప్రఖ్యాతుల్ని ఏదో కన్పించని శక్తి మొదలంటా తుడిచి వేస్తున్నట్లు, దయనీయమైన స్థితికి తనను జారవిడుస్తున్నట్లు కంపించి పోసాగాడు మహానటుడు తన కంటిచూపు తెరల కావల, గాలి గూటిలో, రూపం లేని రూపం నుండి చిమ్ముకొస్తున్న కఠోర సత్యాల నాదాలు పరస్పరం ఢీ కొంటూ శిరస్సులు పగలకొట్టుకొంటున్న గత అనుభవాలు మూలుగుతూ ముక్కుతున్న విషాద, వికార స్మృతులు, మనసును ఎవరో ఆకురాయితో అరగ తీస్తున్నట్లు, హృదయాన్ని ఆర్ద్రవేదనా గీటు రాయితో రాపాడుతున్నట్లు, వేడి కన్నీటితో తన శరీరాన్ని అంతిమ స్నానానికి సన్నద్ధం చేయిస్తున్నట్లు ఎవేవో తవ్వుకొంటూ బయటకొస్తున్న నిట్టూర్పుల క్షోభలు, పొగల పొగలి రగులుతున్న పరితాప అగ్నికణాలు మహానటుడు తల పట్టుకొన్నాడు, కలో, నిజమో తెలియని అస్తవ్యస్త స్థితిలో అల్లకల్లోలం కాసాగాడు

పైన చుక్కలు ఫక్కుమన్నాయి, ఆకాశం అవహేళనగా, వికృతంగా మెరుపు వారిని సంధించింది మహానటుడి అంతరంగంలో రంపపుకోత, విచ్చుకొంటున్న పుటలలో విషాదంగా దర్శనమిస్తున్న తన గతం తాలూకు ఛాయలు పాపచింతనలేని, కట్టుబాట్ల పరిధి లేని తన అహంకార ప్రవర్తనకు ఎందరు అడుగంటా ఆహుతైపోలేదు? మరెందరి వర్ధమాన నటీనటుల మానసిక హత్యలకు, నిరాశా నిట్టూర్పులకు తాను లోపాయికారిగా కారణభూతుడు కాలేదు? వాళ్ళ

భవిష్యత్తుపై బలవంతంగా మేకులు నాటలేదు? ఇంకిపోయాయనుకొన్న ఆ జ్ఞాపకపు పొరల్నుండి మూగవోయిన వాళ్ళ చీకటి నైరాశ్య రొదల్నుండి, రోదనల్నుండి పునరుద్ధానం చెంది, తిరిగి అంకురిస్తూ, తన గుండెను పిండి చేస్తున్న ఆ ఆర్తనాదాలు శాపనార్థాలు. ఓహ్. ఎంత దారుణం? ఎంత అమానుషం? ఆ ఆర్తనాదాలే తన మనసును పేల్చి వేస్తున్నట్లు, పగతో, కక్షతో తన రక్తాన్నే గడ్డ కట్టిస్తున్నట్లు, అణగారిపోతాయనుకొన్న ఆ ఆక్రందనలు, ఇప్పుడు విజృంభించి, వికటాట్టహాసంతో, ప్రచండ ఘోషల సెగల మధ్య తన్ను కట్టిపడి వేస్తున్నట్లు విలవిల్లాడసాగాడు మహానటుడు అతని మనసులో మహాసంగ్రామం మరగిన మానవ రక్తం, గడ్డ కట్టిన కన్నీరు చైతన్యమై, ఏకమై చేస్తున్న దాక్షిణ్యరహిత సంగ్రామం. ఊపిరి సైతం తీసికోనివ్వని సంగ్రామం. విస్మరించిన గతాన్ని, ఆ గతం తాలూకు విషాదాన్ని తోడిలాగుతున్న సంగ్రామం, మహానటుడి నవనాడులూ పిండుకుపోతున్నై.

ఈ చిత్ర పరిశ్రమలో తానధివశించిన ఎదురులేని, అగ్రస్థానం ముందు మిగతా నటీనటులు దిష్టిబొమ్మల్లానే దిగాలు నిలబడి ఉండాలనీ, తన అనంత ప్రస్థానానికి పహరా కాస్తూ, తనకు మోకరిల్లితూ, ఒదిగి ఒదిగి ఉండాలనీ, తన అడుగులకు మడుగు లొత్తుతూ, తన కనుసన్నల్లోనే కాలం వెళ్ళదీసే ఒట్టి వాజెమ్మల్లాగా, వానపాముల్లాగా మిగిలిపోవాలనీ,. . ఒకటేమిటి? ఎంత అహంకారం తన కానాడు? ఎంత అమానుషం, ఎంత బండబారినతనం తనలో ఆనాడు? పురుగును ఆకర్షించే దానికి అందంగా గూడువల్లే సాలెపురుగు గుర్తొచ్చి ఉలిక్కిపడ్డాడు మహానటుడు గతం అతని గుండెను పెళ్ళగిస్తూ ఉంది ముద్ద కట్టుకుపోయిన ఆ గతం నుండి ఏవేవో వికార విన్యాసాలు, తన నిర్లజ్జ, నీతిబాహ్య ప్రవర్తన తాలూకు మెరుపులు, తన సైరంకుశత్వ పోకడ తాలూకు రేఖలు మహానటుడి మనోగతం ముందు

ప్రతి సహనటిలోనూ ఆనాడు తనకన్పించిందేమిటి? అభినయ ప్రమాణాలు కావు, నవరసభావ విన్యాసాలు కావు, మరేమిటి? అధరాలు, అవి జాలువార్చే మధువులు, మైమరపింపులు, ఆ మైమరింపుల కోసం తన ఉరుకులాటలు, వక్షోజాలు, వాటి మనోహర కదలికలు, ఆ కదిలికల్లో తన కోరికల్ని పండించుకోవాలనుకొంటూ తనలో రేగే ఆరాటాల పరవళ్ళు, తన మనసు రసికతతో కూరుకుపోయి, కాముకతతో నరనరం మథించుకుపోయి, మోహంలో, వ్యామోహంలో తన అణువణువూ వివశత్వమై పోయినప్పుడు, నయానా, భయానా వాళ్ళను లొంగదీసుకోగలిగాడే గానీ, వాళ్ళ మనసును, ఆ మనసులోని అలజడిని, కంపించే కళ్ళలోని దీనతను తాను గ్రహించగలిగాడా? సెట్స్‌లో 'చెల్లీ, చెల్లీ' అంటూ పిలుస్తూనే, షూటింగ్ పూర్తయిన తర్వాత, రాత్రికి





జీబురు పొద

తనలో పలవరించే కోరికల విందుకు సిద్ధంగా ఉండమని ఆజ్ఞలు జారీ చేస్తున్నప్పుడు, ఆ యువతి కళ్ళల్లో అంతవరకు కన్పించే ముగ్ధత, ప్రఫుల్లత మటుమాయమై, ఆస్థానంలో అల్లుకుపోయే అలజడి, ఆవేదన, చేతగానితనం, ఆందోళన తాను పట్టించుకొన్నాడా ఎన్నాళ్ళూ? తన కోరికను తిరస్కరించిన ఎందరు, నటీమణుల్ని, ఈ ఫిల్మ్ నుండి శాశ్వతంగా దూరమైపోయేట్లు చూడలేదు తాను? తనలో మానవతా స్పందన లేదు, కనీసం ఆ ఛాయ కూడా లేదు, సాంప్రదాయ చింతనా స్పర్శలు లేవు, వావివరుస పట్టింపులు లేవు. ఎంత వికార మనస్తత్వం తనది? ఎంత దయారహిత ప్రవృత్తి తనది!? ఎంత పతనావస్థ తనది!? తను నీతి నియమాల్ని దెబ్బ తీసి, ఏడు నిలువుల గోతిలో పాతి పెడితే, తిరిగి ఆ నీతి నియమాలే చైతన్యమై, పెళ్ళగించుకుపోయి తనను దెబ్బ తీస్తున్నాయి ప్రస్తుతం, మహానటుడి శరీరం ఒక్కసారిగా జలదరించింది. జ్వాలలా దహించి వేస్తున్న ఆత్మక్షోభ, మృత్యు ప్రతినిధిలా ఆహ్వానిస్తున్న ఏదో కఠోర సత్యం తాలూకు బలీయ హస్తం, బ్రహ్మపట్టి పోయిన తన నీతిబాహ్య ప్రవర్తన, స్వార్థ సంకుచిత ప్రేరణల రణగొణల భయంకర ధ్వనులు పరిసరమంతా మహా నిద్రావస్థలో, తన ఉక్కు పిడికిల్లో తనకు తానే బిగించి వేసిన అన్ని నైతిక ధర్మాలు, వెలికి వచ్చి లయకాల ప్రళయ గీతాలు వల్లిస్తున్నట్లు తన నాలుక పైన నెత్తుటి ముద్ర తేస్తూ ఘోష పెడుతున్నట్లు తన పైనే ధ్వజ మెత్తి స్వారి చేస్తున్నట్లు అన్పించి వణికి పోసాగాడు నిలువెల్లా మహానటుడు ముఖం కంచగడ్డలా మారింది. అంతరంగం ఆత్మాహుతికి వేదికలా ఉంది మనసు నిస్సహాయంగా, నిశ్శబ్దంగా రోదించసాగింది. మానవత్వాన్ని, మంచితనాన్ని తన నిరంకుశ, అహంకార, కర్కశత్వ దోరణితో అణిచి పెట్టి ఉంచిన తన సంకుచితత్వ ప్రవర్తన, తన మీదే తిరగబడుతూ ఉంది తన భవిష్యత్తుకే గాక, తన జీవితానికే భరత వాక్యం పలకబోతున్నట్లు, తన ఆధిపత్యాన్నే ముక్కలు చెక్కలు చేయబోతున్నట్లు, తన పాపకార్యాలకు పడికట్టు రాళ్ళు సిద్ధం చేసి ఉంచినట్లు, భావించి, అనంతమైన వ్యధా బరువు మోస్తున్న అపరాధిలా అణగారి పోయాడు మహానటుడు. ఇప్పుడతని కళ్ళ ముందు పున్నాగ పూలపాన్పుల్లేవు. పర్చుకొన్న వెన్నెల జాలుల్లేవు పన్నీటి జల్లుల చిలుకరింతల్లేవు, అంతా చీకటి. వెలుగు జాడే లేని కటిక చీకటి నిట్టూర్పులు ఉధృతమై అతని ఛాతీ ఎగిసి పడుతున్నది కనురెప్పలు జీవం లేనట్లు వాలిపోతున్నాయి. అతని మనసులో తెలియని ఏదో కోత, ఇరుకు, ఇబ్బంది, తీర్చరాని వెలితి, శరీరం చీల్చుకు పోతున్నట్లు, కణతలు నొక్కుకుపోతున్నట్లు, నరనరమూ శక్తి హీనమై పోతున్నట్లు, ఈ జీవితమే ఓ శాపంగా మారిపోయినట్లు కృంగిపోసాగాడు మహానటుడు. భయం, ఆందోళన, జుగుప్స, దిగులు, నిరాశ అతణ్ణి కుళ్ళగొట్టి కూల్చ వేయసాగాయి అతని మనోనేత్రం ముందు గతం చేస్తున్న వివేక వ్యాఖ్యానం ఆ రోజున మూడు దశాబ్దాల క్రితం తను తొలిసారిగా తండ్రి కాబోతున్నాడని తెల్సినప్పుడు, తన హృదయంలో పొంగిన పరవశత్వం, కళ్ళల్లో ప్రవహించిన కాంతి తరంగం, సృష్టిలో తన కవగతమైన పరమార్థం భార్య ముఖంలోని సిగ్గు దొంతరలు బుగ్గను పూసిన ముద్ద మందారాలు, కనకాంబరాలు, పెదాలపై దాగుడుమూతలాడే పగడాల విన్యాసాలు, ఎన్నెన్ని అనుభూతులు .మరెన్నెన్ని మధుర మురిపాలు తనలో, తను జన్మనిచ్చిన ఆ కొడుకే ఇప్పుడెందుకింతగా క్షోభ, వేదనల్లో తనను ముంచి వేస్తున్నాడు? గుండెల్లో కల్లోలాన్ని సృష్టిస్తున్నాడు? తన రక్తాన్ని పంచుకొని, తాను పెంచుకొచ్చిన ఐశ్వర్యంతో వైభవంతో వెలిగిపోతున్న తన కొడుకు ఈ నాడు ఎందుకింత విశ్వాస హీనంగా, గౌరవ రాహిత్యంగా ప్రవర్తిస్తున్నాడు? మురిపెంగా, అనురాగంగా చూసుకొంటూ వచ్చిన తన కొడుకే, ఎందుకు తన బ్రతుకును అపస్వరాలతో రసహీనం చేయబోతున్నాడు. విషాద నీడల వినాశాగ్నికి ఆహుతి కావాలని కోరుకొంటున్నాడు? ఇప్పుడు వీడి మొండితనం వల్ల, సిగ్గులేని ప్రవర్తన వల్ల ఈ ఫిల్ములో తన స్థానమే కాదు, తన బ్రతుకే కొండెక్కి పోయేట్లుగా ఉంది. వాడి పట్ల తన భ్రాంతులన్నీ వికా వికలై చీలికలు పేలికలై ఇంత విచ్చలవిడి వ్యసన విశృంఖలత్వం ఇంత స్త్రీ వ్యామోహం వీడి కెట్లా అబ్బాయి? ఎవరు నేర్పారు? ఒకవేళ వారసత్వంగా తనను జూసి మహానటుడి శరీరం జలదరించింది ఒక్కసారిగా నరనరాల్లో నిప్పు శిఖల భగభగలు

"నువ్వు రేవతిని కల్సుకోగూడదు, అది కల్సినా కన్నెత్తి దాని వైపు చూడకూడదు." హుంకరించాడు మహానటుడు

"ఆజ్ఞా పిస్తున్నారా డాడీ" అధిక్షేపిస్తూ అడిగాడు కొడుకు

"ఆఖరిసారిగాహెచ్చరిస్తున్నాను '

అనుబంధాల్ని, సృష్టి ధర్మాల్ని మీ శాసనాల్తో నిరోధిస్తారా?"

"షటప్, నీ బోడి బోధనలు నా కనవసరం నీ కోసం, ఉజ్వలమైన నీ భవిష్యత్తు కోసం రాత్రింబగళ్ళు స్టూడియోల్లో మగ్గి చచ్చాను తిన్నా తినకపోయినా, ఆ ఆలోచనే లేక తరతరాల మీ సుఖ సంతృప్తుల కోసం కూడబెట్టాను. అలుపూ, ఆటవిడుపు లేక అహర్నిశలూ శ్రమించాను ఎందు కొరకురా? ఎవరి కొరకురా? నాలాగా గానుగెద్దులా నీవు బ్రతక్కూడదని, అర్థమైందా?"

నిరసనగా నవ్వాడు కొడుకు తలెత్తి తండ్రి వంక ధీమాగా చూస్తూ అన్నాడు.

"మీరు ఎన్ని తంటాలుపడ్డా, నా మనస్సాక్షికి విరుద్ధంగా పోలేను"

"అంటే"

'ఇచ్చిన మాట ప్రకారం రేవతిని పెండ్లి చేసుకుతీర్తాను

మహానటుడి ముందు మళ్ళీభూకంపం, ఆకాశం తన మీదకి విరిగిపోతున్నట్లు, తన గుండెనెవరో నిప్పుల కొలిమిలో పెడ్తున్నట్లు, మనసునెవరో రంపపు కోత కోస్తున్నట్లు అతని అహాన్ని, అదృష్టాన్ని ఆవలికి గెంటేసిన, ఎండిపోయిన ఆత్మీయత తాలూకు ఆర్తనాదాల తాలూకు స్మృతుల ఛాయలు ముఖాన్ని మ్లానం చేస్తుంటే. తన జీవితం చిద్రువలు చిద్రువల్లై ఛిన్నాభిన్నమైనట్లు అన్పించి. రెక్కలు తెగిన పక్షిలా క్షణకాలం అల్లాడి పోయాడు మహానటుడు

క్రమంగా అతని గుండె ఆగ్రహంతో, అసంతృప్తితో గుప్పుమంది. నిర్వేదం, నిట్టూర్పులు ఘటుమాయమై మనసులో అసహనం, ఆవేశం చోటు చేసుకున్నాయి మహానటుడు శివమెత్తి శివతాండవం చేస్తున్నట్లు, ఉగ్రరూపంలో ఒక్క అంగలో కొడుకు ముందుకు దూకాడు కొడుకు రెండు చెంపల మిద ఎడా పెడా అలుపొచ్చేంత దాకా వాయించాడు

'చర్మం వొలిచేస్తా వెధవా ఈసారి రేవతిని కల్సుకుంటే, నా కడుపున పుట్టి నా కడుపుకే చిచ్చు పెడతావా రాస్కెల్ అది బరితెగించింది నీతి నియమాల్ని విడిచివేసింది అటువంటి దాని వల్లో పడతావా? మళ్ళీ మీరు కల్సుకున్నట్లు నాకు తెలిస్తే ఇద్దరినీ సజీవంగా పాతేస్తాను, జాగ్రత్త' ఆవేశంతో హెచ్చరించాడు మహానటుడు

ఈ హఠాత్పరిణామానికి మొదట్లో విస్తుపోయాడు కొడుకు తర్వాత తేరుకొని నిరసనగా తండ్రి వైపు చూశాడు

"కన్నకొడుకు మనసారా కోరుకొనే స్త్రీతో వివాహ విషయంలో కూడా ఆంక్షలు పెట్టి అడ్డగించే తండ్రిలోని రాక్షసత్వం, క్రూరత్వం, ఎంతటిదో తెలిసొచ్చింది.

తిరస్కారంగా తండ్రి వైపు చూసి వడివడిగా వెళ్ళిపోయాడు కొడుకు

మహానటుడు క్షణకాలం కొయ్యబారిపోయాడు అతని గుండె తొడినకొద్దీ వూరే చెలమలా, నిరంతర క్షోభకు నిలయంలా అయింది జీవితంలో మొదటిసారిగా అతని కన్నుల్లో కన్నీటి సుడులు నాసికా రంధ్రాల్నుండి వెచ్చని ఆవిరులు మనసులో అగాధ సాగర కెరటాల అనంత ఘోష మహానటుడి చుట్టూ అల్లుకుపోతున్న భయంకర శూన్యం ఛిన్నమైన జీవితంలో ఇప్పుడు మిగిలింది పూడ్చరాని వెలితి ఆ వెలితి నుండి నిరంతరం పొంగుకొచ్చే అశాంతి, ఆవేదన తన బ్రతుకు ఎందుకింతగా బోర్లాపడిందో, వర్తమానం తనపట్ల ఎందుకింతగా దయారాహిత్యంగా ఉందో వెలుగునిచ్చే ద్వారాలన్నీ ఎందుకు మూసుకుపోయి, తన భవిష్యత్తు చీకటి చిచ్చుకు ఎరైపోతూ ఉందో, జీవన మృత్యు తీరాల మధ్య గజిబిజిగా, నిస్త్రాణగా, అనాసక్తిగా, తనను చరమసంధ్యకు చేరువజేస్తున్న ఈ ఆపశృతులకు, సుడిగాడ్పులకు, విహ్వల ధైన్యానికి మూలకారణం ఏమిటు?లయబద్ధం పూర్తిగా అదుపు తప్పిన ఈ జీవన స్తితికి తనకు తానే కారకుడా? రక్తి విరక్తుల, ఆకర్షణ వికర్షణల ఆటుపోటుల్ని తనంతటతానే ఆహ్వానించు కొన్నాడా? నియమాల్ని, విధి నిషేధాల్ని, స్వాయత్తంగా విసర్జించివేసినందుకేనా తనకీ దారుణ స్థితి ఈనాడు? పరిష్కార శూన్యమైన సమస్యల సాలెగూళ్ళ వంటి ఆలోచనలు మహానటుడ్ని ఓటమి వైపుకు ఈడ్చుకు పోతున్నాయి నివృత్తి లేని మనోవిశ్లేషణతో శృంగభంగానికి గురిచేస్తున్నాయి. మహానటుడి అంతర్గతున్ను భయానకం చేస్తున్నాయి

ఇప్పుడు రేవతి మనసులోకొచ్చిన కొద్దీ, మహానటుడి మనసులో కంపరం, నిలువునా చీల్చివేయాలన్నంత ఆవేశం

ఆనాడు నగ్నంగా ఉన్న నీలాకాశం, మురుస్తున్న నక్షత్రాలు, పరవశంతో ప్రవహిస్తున్న మల్లెల గంధం, వెండి వలువలు ధరించిన భూమి. సృష్టి వెన్నెలకు వాకిళ్ళు తీసిన ఆ సమయంలోనే తొలిసారిగా తనకుదాసోహమైంది. రేవతి. ఒకరి ఒడిలో ఒకరుఅన్నంతగా ప్రచారమైంది తమ అనుబంధం తమ బంధం అన్ని అడ్డు తెరలూ తొలగించుకొంది. అడ్డగించాలనుకొన్న రేవతి తల్లి అనాధగా మిగిలి, ఆ తర్వాత తమ దయా దాక్షిణ్యాల మిదనే బ్రతుకును నెట్టుకురాసాగింది ఒకానొకప్పుడైనా రేవతిని హెచ్చరిస్తూనే రాసాగింది తల్లి

"రేవతీ నన్నూ ఇట్లానే మొదట్లో ఏవేవో ఆశలతో, బులిబుచ్చకాలతో, అమృతపు జల్లు వంటి మాటల్తో వశపర్చుకున్నాడు నా చుట్టూ మమతల పందిళ్ళు వేశాడు. ఆ తర్వాత, తన తపన కోర్కెలు తీర్చుకొన్నాక, అతి క్రూరంగా, తనకు కన్పించనంత దూరంగా నెట్టివేశాడు ఎందుకైనా మంచిది నీ జాగ్రత్తలో నువ్వు ఉండటం మంచిది" తల్లి మాటలు విన్న రేవతి మందహాసం చేసింది

అమ్మా కాలం మారింది ఎవర్ని, ఎప్పుడు ఎట్లా బిగించాలో నాకు తెల్సు" చేసేది లేక, చేవలేక మౌనం దాల్చింది తల్లి

ఒకానొక రాత్రి. మహానటుడు తన సర్వస్వాన్నీ ఆరాటంతో ఆక్రమిస్తున్న తరుణంలో

"ఈ వయసులో మీకిన్ని కోరికలా?' గునిసినట్లుగా అడిగింది రేవతి

ఇది నా శక్తికాదు. దాన్ని కవ్వించిన నీ అందం కళ్ళు చెదరగొట్టే నీ వంటిసొంపులు నాది అనుభవం, నీది అనుభావం ఇద్దరిదీ కలిపి ఈ అనుభూతి నీలాటి కుర్రదాన్ని రసికతలో శిఖరం ఎక్కించటానికి నాలాటి వాడే అవసరమన్న విషయం మర్చిపోకు" ఆ తన్మయత్వంలోనే నవ్వింది రేవతి వెండిని పిండి చేసి ఊదినట్లు వెన్నెల ధారై కురిసినట్లు

ఆదా చేయండి రు.11 లు.

పోస్టుద్వారా భారతి తెప్పించుకోండి!

ఆఫ్‌సెట్ ముద్రణతో భారతి మాస పత్రిక...

'భారతి" మాసపత్రిక యిప్పుడు అనేక మార్పులతో కొత్త ఆకర్షణలతో వెలువడుతోంది సాహిత్య, కవిత్వంతో పాటు భారతిలో యెక్కువ మంది పాఠకులు కోరే విధంగా కథలు, సీరియల్స్ అధిక సంఖ్యలోనే యిప్పుడు చోటు చేసుకుంటున్నవి. ఈ మార్పును మీరు గమనించే వుంటారని ఆశిస్తున్నాము.

భారతి సంవత్సర చందా (పోస్టు ద్వారా రు 51/-లు) ఒకేసారి చెల్లించే వారికి రు 11/-లు 'ముదరా' వుంటుంది

అంటే మీరు కేవలం రు 40/-లు చెల్లిస్తే ప్రతినెలా భారతి పోస్టు ద్వారా మీ ఇంటికే అందుతుంది

ఈ అవకాశమును మా పాఠకులు, సాహిత్యాభిమానులు విరివిగా వుపయోగించుకొనగలరు

చందా సైకమును ఆంధ్రపత్రిక, గాంధినగరం, విజయవాడ-3కి మనియార్డరు లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా పంపుతూ ఈ దిగువ కూపను జతపర్చ కోరుతాము

అయ్యా,

నేను 'భారతి' మాసపత్రికకు చందాదారునిగా చేరదలుచుకున్నాను చందా సైకము రు 40/- డి డి. / ఎం ఒ ద్వారా పంపుతున్నాను

పేరు ______________________

ఇంటి నెం ______________________

ఊరు ______________________

చందాదారుని సంతకం

ఇ.వేమన.పద్యాలు

పులియదెట్టిదన్న భూలోకమృగరాజు
కలియదెట్టిదన్న గానరారు
పులియు కలియుకన్న భువి నాకలియెహెచ్చు
విశ్వదాభిరామ వినురవేమ

రేవతిలో అయస్కాంత చూపులేకాదు. ఆలోచనలూ ఉన్నాయి. అభిలాషలున్నాయి. "ఏమిటీ జీవితం?" అని విలపించిన రాత్రులు లేకపోలేదు రేవతికి. అయినా ఆ విలాపాలకు, విషాద అనుభవాలకు ఆన్సర్ దొరకదనీ, ఈ ఫీల్డులో తారాపథం అందుకొనేంత వరకూ తానొక"ధర్మసత్రంలా" మనుగడ సాగించక తప్పదనీ ఆమె గ్రహించగలిగింది. అవతలవాడు అడిగినవన్నీ ఇవ్వాలి. మరోమారు అడక్కముందే కవ్వించి మరి ఇవ్వాలి. ఇవ్వకుంటే తన తల్లి అనుభవంలా, తన మనుగడా ఈ ఫీల్డులో అర్ధంతరంగానే ముగిసిపోతుంది. ఇప్పుడు మహానటుడి విషయంలో మరీను. సాటిలేని స్థానంలో ఉన్న అతని కోరికను తిరస్కరిస్తే, ఈ ఫీల్డ్‌లో తన స్థానానికి తానే తిలోదకాలు ఇచ్చుకోవటమే అన్న సత్యం ఆమెను కీలుబొమ్మగా మార్చింది. తన తల్లినీ ఒక మహానటిని చేస్తానంటూ ఆకట్టుకున్న ఈ మహానటుడే, అదే పథకంతో, అదే వ్యూహంతో తననీ

జీబురు పొద

లొంగదీసుకున్నాడు. వావివరుసలు లేని ఈ బంధాలు ఆదిలో ఎంతో క్షోభ కలిగించేవి రేవతికి. నీతి, నియమాలు తమ, మార్గదర్శక దీపాలను తమకుతామే ఆర్పివేసుకొన్నట్టుగా అన్పించి ఆవేదన చెందేది. ఇంత పతనం జరుగుతున్నా, ఈ సృష్టి మైనంలా మారి, ఎందుకు కాలిపోదోనన్న ఆశ్చర్యం రేవతిని నీడలా ఆవరించి ఉండేది. కోరినవన్నీ అందుతై ఈ ఫీల్డులో కుడి ఎడమల మినహా. ఒక్క నిజాయితీ మినహా. సిరులు రాశులుగా పేర్చుకోవచ్చు.

అంతరంగ స్వచ్ఛతను తప్ప. ఆ నిజాయితీ, స్వచ్ఛతలే తనలో రేపుతున్న కల్లోలం రేవతి గ్రహించగల్గుతున్నది. తనను బిగించి పట్టుకున్న కీర్తికాంక్ష పిడికిలి నుండి తప్పుకురావాలని తపించిపోతూ వుంది. వేలాదిమందిని వెర్రెత్తించే తన అందం, అభినయం, వయ్యారాల మాటున తన ముసుగు కాలక్షేపం, నీతిబాహ్యమైన మురికి జీవితం అమెకు విసుగు కల్గిస్తున్నది. ప్రస్తుతం, ఈ మనస్తత్వం తనలాంటి దానికి మింగుడుపడదు. ఈ వంచనను, సాంప్రదాయ రాహిత్య విచ్చలవిడి జీవితాన్ని తాను భరించలేదు. భరించినా శాంతిగా బ్రతకలేదు. నిరంతరం తాను చేసిన ఘోరాన్ని, ఆ ఘోరం రాల్చే నిప్పు కణికల్ని, క్షణం క్షణం చల్లార్చుకొంటూ, అడుగడుగులో నాటబడ్డ కత్తుల్ని దాటుకుంటూ, తనను తాను సముదాయించుకొంటూ, మనుగడ సాగించడం దుర్భరం. రేవతి మనసులో పోరు. ఆవరించుకొన్న భ్రష్ట జీవితం తాలూకు అంధకారాన్ని చీల్చుకుని, అనంతమైన స్వచ్ఛమైన వెలుగులోకి రావాలన్న ఆరాటం ... ఇది చాలదన్నట్టుగా మహానటుడి వంశోద్ధారకుడు తనమీద పిచ్చి వ్యామోహంతో, అదుపులేని ఆరాటంతో తనను వెన్నంటి తిరగటం, తన ప్రేమకై, పొందుకై ప్రాధేయపడటం రేవతిలో విచిత్రమైన అలజడిని కల్గించింది. మొదట్లో, మహానటుడు తనకూ, తన తల్లికీ చేసిన అపచారానికి ప్రతీకారంగా, అతని కొడుకుకు తనపై ఏర్పడ్డ ఆరాధనా భావాన్ని, వ్యామోహాన్ని పెరగనిచ్చి, తద్వారా ఆ మహానటుడికి బుద్ధి చెప్పాలనుకున్నది నిజమే అయినా, ఆ ప్రతిక్రియ ఆచరణలో సామాజికపరంగా, నైతికపరంగా వావివరుసల దృష్ట్యా తానెంత అధోగతిపాలయ్యేది అవగాహనకొచ్చేకొద్దీ నిలువెల్లా కంపించిపోసాగింది రేవతి. తండ్రిలో ఉన్న అహం, స్వార్థం, వెర్రి కామోద్రేకం కొడుకులో లేవని పసిగట్టగలిగినా ఈ అనుబంధానికి, నియమ రాహిత్యమైన ఈ వివాహానికి అమె మనస్సు ఎదురు తిరుగుతూ ఉంది ప్రస్తుతం. ఆయన కొడుకును వివాహమాడి, మహానటుణ్ణి సాధించట మటుంచి, క్షణక్షణం తాననుభవించే క్షోభ, నీతిని, సాంప్రదాయాల్ని, కట్టుబాట్లను, వావివరుసల్ని తూనా బొడ్డుంచాలుగా తృణీకరించి, తానందుకోబోయే అస్తవ్యస్త జీవితాన్ని, ఆ జీవితం తనకేర్పరిచే పాలరాతి సమాధిని తల్చుకొనికంపించిపోసాగింది రేవతి. ముందు తరాల భవిష్యత్తు కోసమైనా ఈ వివాహానికి తాను తలొగ్గరాదు. తమ ఇరువురి మనసులు, మమతలు ఏకోన్ముఖమైన భారతీయ సాంప్రదాయ విరుద్ధమైన ఈ వివాహానికి ఆమె మనస్సు అంగీకరించలేదు. కలవరపడసాగింది. మహానటుడికి ఆమె రాసిన లేఖ "నటశిఖామణికి నమస్కారాలు మీ అజ్ఞను, అధిక్షేపాన్ని నేను లెక్కచేయుటలేదు. కాని మహోన్నతమైన భారతీయ సంస్కృతిని కాపాడాలని ఈ సినీ ప్రపంచాన్ని వదిలి అజ్ఞాతములోనికి వెళ్ళిపోదల్చుకున్నాను. అంధకారంలో బ్రతకదల్చుకున్నాను. ఈ అంధకార జీవితంలోకి మీ కుమారున్ని ప్రవేశించకుండా ప్రయత్నము చేసుకోండి. ఇవే నా తుది నమస్కారాలో తిరస్కారాలో మీరే అర్థం చేసుకోండి. - రేవతి". □